
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

బుధవారం 19 జూన్ 2024

మారుతీ.. వసతి ఏదీ..
● వేలాదిగా భక్తులు.. పదుల సంఖ్యలో అద్దెగదులు
7లో..

దశాబ్దాలు గడిచినా..
దశ మారని పీహెచ్‌సీ
8లో..

ప్రీ స్కూల్స్‌గా అంగన్‌వాడీలు



- జిల్లాలో 1065 కేంద్రాల్లో 340 ఎంపిక
- పూర్వ ప్రాథమిక విద్య బలోపేతమే లక్ష్యం
- సూపర్‌వైజర్లకు శిక్షణ పూర్తి
- ఈనెల 21వ తేదీ నుంచి విడతల వారీగా శిక్షణ

జగిత్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ రూపొందించిం ది. దీనిలో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలు (ప్రీ స్కూల్స్‌గా) తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేయనుంది. ఈ మేరకు సూపర్ వైజర్లకు విద్యాబోధనపై శిక్షణ ఇచ్చారు. రెండు, మూడు రోజుల్లో సంబంధిత కేంద్రాల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పిల్లల్లో క్రమశిక్షణతో పాటు తారతమ్యం లేకుండా ఉండేలా యూనిఫాం అమలు చేయనుంది. కాగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలోనే ప్రీస్కూల్స్ నిర్వహణ చేపట్టనున్నారు.

జిల్లాలో మొత్తం 1,065 కేంద్రాలు...

జిల్లా వ్యాప్తంగా 1,065 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 304 కేంద్రాలు, ధర్మపురి ప్రాజెక్టు పరిధిలో 222, మల్యాల ప్రాజెక్టు పరిధిలో 227 కేంద్రాలు, మెట్‌పల్లి ప్రాజెక్టు పరిధిలో 312 కేంద్రాలున్నాయి. గర్భిణులు, బాలింతలు 12,394 మంది, ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలు 34,748 మంది, మూడు నుంచి అయిదేళ్లలోపు లోపు పిల్లలు 13,969 మంది ఉన్నారు.

తొలివిడతగా ఎంపికైన కేంద్రాలు..

ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా ఎంపిక చేశారు. జిల్లాలో 340 కేంద్రాలను ఎంపిక చేశారు. ఇందులో జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 101 కేంద్రాలు, ధర్మపురిలో 70 కేంద్రాలు, మల్యాలలో 68 కేంద్రాలు, మెట్‌పల్లిలో 101 కేంద్రాలను ప్రీ స్కూల్స్‌గా ఎంపిక చేశారు. వీటిల్లో నిబంధనల ప్రకారం మార్పులు చేస్తున్నారు. పెయింటింగ్‌తో పాటు ఇతర పనులు చేపడుతున్నారు. మోడల్ కేంద్రాల మాదిరిగా తీర్చిదిద్దుతున్నారు.

విద్యాబోధనలో మార్పులు..

ఇప్పటి వరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలతో విద్యా బోధన చేపడుతున్నారు. అయితే ప్రీ స్కూల్‌లో మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ స్థాయిలుగా ప్రేరణాత్మక, కృత్య ధార బోధన ఉంటుందని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు.

సిలబస్‌లో కొంత మార్పు..

ప్రీ స్కూల్స్‌కు ఎంపికయిన కేంద్రాలకు సరఫరా చేసిన పుస్తకాల సిలబస్‌లో కూడా కొంత మార్పు ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రీస్కూల్స్‌గా మార్పు చేసిన కేంద్రాలకు ఇతర అంగన్ వాడీ కేంద్రాలకు కొంత వ్యత్యాసం ఉంటుంది. విజయవంతంగా కొనసాగితే మిగిలిన కేంద్రాలను కూడా విడతల వారీగా మార్పు చేస్తారు. ప్రీ సూళ్లలో చదివే పిల్లలకు ప్రభుత్వమే ఉచితంగా యూనిఫాం అందిస్తుంది. డీఆర్‌డీఏకు యూనిఫాం కుట్టు పనులు అప్పగించారు. ఎంపికైన కేంద్రాల్లో మొత్తంగా సుమారు 800 మంది పిల్లలు హాజరవు తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

శిక్షణకు షెడ్యూల్ ఖరారు..

జిల్లాలో ప్రీస్కూల్ నిర్వహణ, విద్యాబోధన పై ఈ ఏడాది మార్చి లోనే సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. కాగా ఎంపికైన 340 కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మాస్టర్ ట్రైనర్లు అయిన సూపర్‌వైజర్ల ద్వారా టీచర్లకు శిక్షణ ఉంటుందని అధికారులు తెలిపారు. ఈనెల 21వ తేదీన శిక్షణ తరగతులను ప్రారంభించడానికి షెడ్యూల్ ఖరారు చేశారు. ఒక్కో బ్యాచ్‌లో 35 మంది అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణను ఇవ్వనున్నారు. జిల్లాలో 29 బ్యాచ్‌లను ఏర్పాటు చేసి శిక్షణను ఇవ్వడానికి నిర్ణయించారు. అంగన్‌వాడీ టీచర్లు శిక్షణను పూర్తి చేసుకున్న అనంతరం ప్రీ స్కూల్స్ నిర్వహణను లక్ష్యం మేరకు చేపట్టడానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సమాయత్తం అవుతున్నారు.

జూన్ నుంచి ఆగస్టు వరకు ఆట పాటలు, ప్రకృతి, సైన్స్, యోగా, పూర్వగణితం, రంగులు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తారు. ప్రతీరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివిధ కార్యక్రమాలతో పాటు కృత్యాలతో పిల్లలకు విద్యా బోధన చేస్తారు. నాలుగో శనివారం పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవం జరిపి కృత్యాలు, కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. పిల్లల్లో వచ్చిన మార్పులు, అభివృద్ధిని తల్లి దండ్రులకు తెలియజేస్తారు.

అంగన్ వాడీ టీచర్లకు శిక్షణకు షెడ్యూల్ ఖరారు చేశాము

వాణి శ్రీ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి



జిల్లాలో రెండు, మూడు రోజుల్లో శిక్షణ పొందిన సూపర్‌వైజర్ల ద్వారా అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ప్రీ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుంది. సంబంధిత మెటీరియల్, కిట్స్, పుస్తకాలు, యూనిఫాం అన్ని త్వరలోనే కేంద్రాలకు సరఫరా అవుతాయి.

నరసింహుడి సన్నిధిలో ఎస్పీ పూజలు



ధర్మపురి ఆలయంలో ఎస్పీకి స్వాగతం పలుకుతున్న వేదపండితులు

ధర్మపురి, జూన్ 18: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ఎస్పీ అశోక్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ మంత్రోచ్చరణల మధ్య ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్ స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహుకరించి ఆయనను సత్కరించారు. అలాగే ఆయన అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. అంతకు ముందు యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఆయన వెంట ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, బుగ్గారం ఎస్‌ఐ శ్రీధర్‌రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలి

మల్యాల, జూన్ 18: సమాచార హక్కు చట్టంతో గ్రామస్థాయి పార్లమెంట్ వరకు గల వ్యవస్థల నుంచి సమాచారం పొందవచ్చునని దాంతో పాటు సమాచారం కోసం రికార్డులను కూడా పరిశీలించవచ్చునని న్యాయమిత్ర లీగల్ అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యులు పేర్కొన్నారు. మల్యాల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. పరిశీలినలో వచ్చిన అంశాలను కలెక్టర్, సీసీఎల్‌ఏ, హైకోర్టు దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఈ పరిశీలనలో కౌన్సిల్ సభ్యులు గుర్రం లక్ష్మినారాయణగౌడ్, సాయికిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా సమాన్కర్ పండుగ వేడుకలు

రాయికల్, జూన్ 18: మండలంలోని లోక్యానాయక్ తండాలో సమాన్కర్ (పస్కా) పండుగ వేడుకలను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాడిపంటలు, పశువులు బాగుండాలని, తండా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తమ ఆరాధ్య దేవత మ్యారమా యాడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్, భూక్య రవి నా యక్, సూర్య నాయక్, భూక్య రాజు నాయక్, లావుడ్య రతీ లాల్ నాయక్, నునావత్ తిరుపతి నాయక్, బాపురావు, రవి నాయక్, వినోద్ నాయక్, మాలవత్ తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

జగిత్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈనెల 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో రఘువరన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మినీ పద్మ నాయక ఏసీ ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు జడ్పీ చైర్ ఎర్సన్ దావ వసంత సురేశ్ అధ్యక్షతన జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరుకావాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాయికల్, జూన్ 18: మండలంలోని రాజనగర్ గ్రామానికి చెందిన గుగ్లావత్ రాజేశం(53) ఈ నెల 17న ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వెంటనే రాజేశంను ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ మంగళవారం రాజేశం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్ తెలిపారు.

20న ఉద్యోగ మేళా

జగిత్యాల అర్బన్, జూన్ 18: పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఈనెల 20వ తేదీన ఐసీఐసీఐ బ్యాంకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన పాతిక సంవత్సరాల్లోపు వయస్సు గల యువతి యువకులు ఈ అవకాశంను వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 7400096529 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

నులి పురుగు మాత్రల పంపిణీ వందశాతం చేయాలి



పెగడపల్లిలో ఎన్‌డీడీపై సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

పెగడపల్లి, జూన్ 18 : నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ వంద శాతం జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పెగడపల్లి ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నివారణలో బాగంగా ఈ నెల 20న మండలంలోని 19 ఏండ్ల లోపు వ్యక్తులందరికి మాత్రల పంపిణీ చేపట్టడానికి గాను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల టాస్క్ ఫోర్స్ టీం రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, ఐసీడీఎస్ మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు 19 ఏళ్ల లోపు కలిగిన వారందరికీ మాత్రలు వేయడానికి ప్రణాళిక సిద్దం చేసి వందశాతం లక్ష్యం చేరుకునేలా పని చేయాలని కోరారు. సమావేశంలో తహసీ ల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్, వైద్యాదికారి నరేష్, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, సుబద్ర పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గొల్లపల్లి: ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని సమిష్టిగా, సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డా. నరేష్ పేర్కొన్నారు. మంగళవానం గొల్లపల్లి మండల పరిషత్ కార్యాల యంలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంపై ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా. నరేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న 10590 మంది పిల్లలను గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 20న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లలందరికీ అల్బెండోజోల్ మాత్రలను తప్పనిసరిగా వేయించాలన్నారు. పాఠశాలకు రాని పిల్లలకు ఈ నెల 27న మాత్రలు వేయించి వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. పిల్లలు నీరసంగా, బుద్ది మాధ్యం, కడుపునొప్పి, వాంతులు, వీరేచనాలు, ఆనారోగ్యాలతో బాధపడుతుంటారని వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా, మలవిసర్జన బయట విజర్జించకుండా, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తినేలా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా, పరిశుభ్రమైన నీరు సేవించేలా చైతన్య పర్చాలని ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, సిహెచ్‌వో గట్టు శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్లు రమేష్, నరేందర్, ద్వారకా, శారద, హెల్త్ అసిస్టెంట్లు సిరిపురం వేణుగోపాల్, సత్యానారాయణ, వివిధ గ్రామాల పాఠ శాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఈ పాస్ ద్వారానే ఎరువులు అమ్మాలి

- జిల్లా వ్యవసాయాధికారి వాణి
- ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

మెట్‌పల్లి రూరల్, జూన్, 18 : ప్రస్తుత వానాకాల సీజన్‌లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీలర్లు ఈ పాస్ ద్వారానే ఎరువులు, క్రిమి సంహారక మందులను విక్రయించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి వాణి హెచ్చరించారు. మెట్‌పల్లి, మండలంలోని గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా జిల్లా వ్యవసాయాధికారి వాణి తనిఖీ చేశారు. మంగళవారం మండలంలోని బండలింగాపూర్, వెల్లుల్ల గ్రామాలతో పాటు మెట్‌పల్లిలోని పలు ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ జనరల్ మర్చంట్ ఎరువుల షాపులను సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. షాపుల్లో నిల్వ ఉన్న ఎరువులు, యూరియా, స్టాక్ రిజిస్టర్, ఈ పాస్ మిషన్‌లను పరిశీలించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డు వివరాలను ఈ పాస్ మిషన్లల్లో నమోదు చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు.

షాపుల్లో ఉన్న స్టాక్ వివరాలను ఈపాస్ మిషన్, రిజిస్టార్, నిలువలకు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు. తేడా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు రసీదులను అందజేయాలని, రసీద్‌లను రైతులు పంటకాల పరిమితి వరకు ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవయసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి

నేడు నల్లగొండకు కేంద్ర మంత్రి రాక

కొడిమ్యాల, జూన్ 18 : ఈ నెల 19న బుధవారం మండలంలోని నల్లగొండ గ్రామంలోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ మంత్రిగా మొదటి సారి వస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని నమిళికొండ గ్రామ బస్ స్టేజీ వద్ద స్వాగతం పలుకటానికి బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వెల్లుతారన్నారు. అనంతరం నల్లగొండ ఆలయంలో నర్సింహ స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుం టారని తెలిపారు.

గిరిజన ఉపాధ్యాయుల నిరసన

మల్లాపూర్, జూన్, 18 : రాష్ట్రంలోని గిరిజన ఉపాధ్యాయుల పదోన్నతులలో జరుగుతున్న అన్యా యంపై మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని కుస్థాపూర్, సంగేమ్ గ్రా మాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు మధ్యహ్నం భోజన సమంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిండంలో జరుగుతన్న అన్యాయంపై రాష్ట్ర గిరిజన ఉపా ధ్యాయ సంఘం పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. నిరసన తెలిపిన వారిలో గిరిజన ఉపాధ్యా సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు నువాత్ రాజు, ప్రధాన కార్యదర్శి గోవింద్ ఉన్నారు.

యాదవ సంఘం కార్యవర్గం

రాయికల్, జూన్ 18: మండలంలోని రామాజీపేట గ్రామ శ్రీకృష్ణ యాదవ సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనె విష్ణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అలాగే వాసరి రవి, మ్యాకల గంగన్న, బోయిని నరేందర్‌లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుర్రు మల్లారెడ్డి, గడ్డం మల్లారెడ్డి, వీరవేని మహేష్ దానవేని నర్స య్య, ఎట్టం గంగారెడ్డి, నేతుల మహేష్, మర్రి తిరుపతి, గోనె రాజు, సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

కొడిమ్యాల, జూన్ 18 : మండల కేంద్రంలోని ఊరు పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందించారు. కొడిమ్యాలలోని విజ్‌డమ్ స్కూల్ ప్రిన్సిపాల్ దీకొండ అశోక్ పద్మ దంపతులు రూ.10,016, విశ్రాంత ఉద్యోగి బొమ్మకంటి ఈశ్వర్‌శోభ దంపతులు రూ.5116 విరాళంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అధ్యక్షుడు చంద్ర మొహన్‌కు అందించినట్లు వారు తెలిపారు.

గనుల శాఖ ఏడీని కలిసిన మాల మహానాడు నేతలు

జగిత్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా గనులు, భూగర్భ శాఖ ఏడీగా ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన జై సింగ్‌ను మంగళవారం పలువురు మాల మహానాడు నేతలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఏడీ జై సింగ్‌కు పుష్పగుచ్చం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు మద్దెల నారాయణ, చిత్తారి ప్రభాకర్, గిద్దె శంకర్, నర్ర రాజేందర్ పాల్గొన్నారు.

దొంగ బంగారం కేసులతో వేధింపులు అరికట్టాలి

మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట స్వర్ణకారుల నిరసన

మెట్‌పల్లి, జూన్, 18 : దొంగ బంగారం కేసులు, రికవరీ కేసులతో స్వర్ణకారుల వేధింపులను అరికట్టాలని సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి రాష్ట్ర ప్రభు త్వా న్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సంఘ భవనం నుంచి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపినంతరం అధికారికి, తహసీల్దార్ శేఖర్‌లకు వినతి ప్రతం అందజేసి సమస్యలను వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 లక్షల స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకులు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద చేపట్టిన నిరహార దీక్షకు మద్ధతుగా అధికారులకు వినతి పత్రాలను అందజేశామన్నారు. పనులు చేసుకోంటూ జీవనం సాగిస్తున్న స్వర్ణకారులను దొం గ బంగారం, రికవరీ కేసుల పేరుతో అరెస్టులు చేయడంతో వారి కుటుంబాలు రో డ్డు పాలవుతున్నారు. మరి కొందరికి పనులు లేక జీవనం కొనసాగించలేక ఆత్మ హత్యలకు పాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్ర మంలో వెండి వర్తక సంఘం అధ్యక్షుడు నాంపల్లి మారుతి, సిల్వర్ జువెల్లర్స్ మర్చంట్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీధర్, దురిశెట్టి నటరాజ్, నాంపల్లి సంజీవ్, తునికి భూమయ్య, ఇల్లెందుల శ్రీనివాస్, మహేందర్, గిరిధర్, ఆనంద్, అంజయ్య, సతీష్, లక్ష్మణ్, రమేష్, ప్రకాష్, భూమేశ్వర్, శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న స్వర్ణకారులు

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య


వినోద్ కుమార్ (ఫైల్)

ఓదెల, జూన్ 18: భార్య బంధువుల వేధింపులతో ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఓదెల మండలం కొలనూరులో వెలుగు చూసింది. మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ సమీపంలో సోమవారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన దున్నపోతుల వినోద్ కుమార్ (32) అనే యువకుడు దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి స్వరూప రామగుండం జీఆర్‌పి హెడ్ కానిస్టేబుల్‌కు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వినోద్ కుమార్ భార్య వసంత బంధువులైన అమ్మమ్మ మాడక ఎంకమ్మ, నానమ్మ బొంతల కనకమ్మలు మానసికంగా వేధించడం వల్లనే నా కొడుకు ఆత్మహత్యకు పాల్ప డ్డాడని పేర్కొన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని, విచారణకు సహకరించకుంటే పొత్క పల్లి పోలీస్‌స్టేషన్‌కు కేసును అప్పగించ నున్నట్లు రామగుండం జీ.ఆర్.పి. హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. కరీంనగర్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దున్నపోతుల రాజయ్యకు ఏకైక కుమారుడైన వినోద్‌కుమార్ ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంతో పాటు, కుటుంబంలో విషాదం నెలకొంది.

వృద్ధురాలి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట, జూన్ 18: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు ఎనగందుల భూదవ్వ అదృశ్యంపై కేసు నమోదు చేశామని పోలీసులు మంగళవారం తెలిపారు. గ్రామంలోని వృద్ధురాలు భూదవ్వ ఈ నెల 17న మధ్యాహ్నం ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలోని తన బంధువుల ఇంటికి వెళుతానని చెప్పి బయటకు పోయింది. అదే రోజు రాత్రి కుటుంబ సభ్యులు బంధువుల ఇంటికి ఫోన్ చేసి విషయం తెలుసుకున్నారు. తమ వద్దకు రాలేదని స్పష్టం చేయడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువుల వద్ద, చుట్టు పక్కల ఆరా తీశారు. ఆచూకీ లభించ లేదు. దాంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

విద్యుదాఘాతంతో గేదెల మృతి

జమ్మికుంట రూరల్, జూన్ 18: జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో మంగళవారం విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృత్యువాత పడ్డాయి. మూల ప్రభాకర్, పైడిపల్లి సంపత్‌లకు చెందిన రెండు గేదెలు తెగిపడిన విద్యుత్ వైర్లు తగిలి అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాయి.

మహిళకు పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బందికి మంత్రి పొన్నం అభినందన



ఆర్టీసీ సిబ్బందిని అభినందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భగత్‌నగర్, జూన్ 18: కరీంనగర్ బస్‌స్టేషన్‌లో ఆదివారం గర్భిణికి పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బందిని మంగళవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన గర్భిణి కుమారి తన భర్త జాలతో కలిసి ఆదివారం కుంట (భద్రాచలం) వెళ్లేందుకు ఆదివారం కరీంనగర్ బస్‌స్టేషన్‌కు వచ్చింది. కొద్దిసేపటికే కుమారికి పురిటి నొప్పులు రావడంతో ఆర్టీసీ సిబ్బంది సాయం కోరగా వెంటనే 108 సిబ్బందికి ఫోన్ చేశారు. పురిటి నొప్పులు ఎక్కువ కావటంతో ఆర్టీసీ మహిళా సిబ్బంది ప్లాట్‌ఫాం ఎదురుగా ఉన్న చెట్టు కిందకు కుమారిని తీసుకు వెళ్లి చుట్టూ చీరలు కట్టి డెలివరీ చేశారు. పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వగా 108 సిబ్బంది తల్లీబిడ్డను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు.

●పురిటి నొప్పులతో ఉన్న మహిళకు డెలివరీ చేసిన ఆర్టీసీ సిబ్బందిని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించారు. మహిళకు పురుడు పోసిన ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది సైదమ్మ, రేణుక, భవాని, లావణ్య, స్టేషన్ మేనేజర్ అంజయ్యలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌లు 5వేల నగదు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్, రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటి రీజినల్ మేనేజర్లు భూపతిరెడ్డి, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మారుతీ.. వసతి ఏదీ..

- వేలాదిగా భక్తులు.. పదుల సంఖ్యలో అద్దె గదులు
- ఇబ్బందులు పడుతున్న భక్తులు
- కొండగట్టులో వెక్కిరిస్తున్న అసౌకర్యాలు

మల్యాల, జూన్ 18: ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానంలో సౌకర్యాల లేమి భక్తులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. భక్తులు, దుకాణాల ద్వారా దేవస్థానానికి ఏటా సుమారు రూ.20కోట్ల వరకు ఆదాయం సమకూరుతున్నప్పటికీ కొండపైన కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు, దేవస్థానం అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో భక్తులకు ఇబ్బందిగా మారింది. కొండపై ముఖ్యంగా వసతి సౌకర్యం లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కొండగట్టుకు నిత్యం వేలాదిగా, శని, ఆది, మంగళవారాల్లో వేలాదిగా భక్తులు తరలివస్తూంటారు. అయితే కొండపై గదులు లేమి ఇబ్బంది మారింది.

● వేలల్లో భక్తులు.. పదుల్లో గదులు

కొండగట్టు అంజన్న దర్శనానికి నిత్యం వేలాదిగా భక్తులు వస్తున్నారు. ఇక ప్రతి మంగళ, శని, ఆదివారాల్లో దాదాపుగా ముప్పై వేల వరకు తరలివచ్చి స్వామి వారికి మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకుగాను ముందు రోజే వేలాదిగా భక్తులు చేరుకుంటుండగా కొండపై వసతి లేకపోవడంతో ఆరుబయటే ఆలయ ఆవరణ తదితర చోట్ల చలిలో బసచేయాల్సిన పరిస్థితి నెలకొంది. వేలాదిగా వచ్చే భక్తుల కోసం కేవలం 47 వరకు మాత్రమే గదులు అందుబాటులో ఉండగా ఇందులో కొన్ని వ్యాపారుల ఆధీనంలో ఉండడంతో భక్తులకు వసతి లేమి తీవ్ర అసౌకర్యంగా మారింది. అంజనాద్రిలో 16, మారుతీ నిలయంలో 14, బుగ్గమఠం, సాగర్, శ్వేత కాటేజీలలో రెండు చొప్పున రూ.100 గదులు 7 ఉండగా వాటినే భక్తులకు ఇస్తున్నారు. కొండగట్టులో గదులు ఉండవనే ప్రచారం వేలాది మంది భక్తులు కొండగట్టుకు నేరుగా వచ్చి దర్శనం చేసుకొని వెలుతున్నారు. గదులు భక్తులకు తగిన రీతిలో ఉంటే వేలాదిగా వచ్చి స్వామి వారి మొక్కులు తీర్చుకునే అవకాశం ఉంది. గదులు లేకపోవడంతో సగం మొక్కుల చెల్లింపునకే పరిమితం అవుతున్నట్లు భక్తులు ఆవేదన చెందుతున్నారు.



కొండపైన గల ధర్మసత్రాలు



గదులు లేక బటయ పడుకున్న అంజన్న భక్తులు

● అధికారుల దృష్టికి తీసుకెళ్లాం - చంద్రశేఖర్, ఈవో

గదుల సంఖ్య తక్కువగా ఉండడంతో భక్తులకు అసౌకర్యం ఏర్పడుతోంది. 500గదుల నిర్మాణం కోసం ప్రయత్నిస్తున్నాం. గదుల లేమి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. దాతలు కూడా గదుల నిర్మాణాలకు విరాళాలు అందించవచ్చు. భక్తులకు ఎలాంటి ఇక్కట్లు కలుగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ పర్యవేక్షిస్తున్నాం. భక్తులకు సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాం.

కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, జూన్ 18: కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రం మంగళవారం భక్తులతో రద్దీగా మారింది. వేలాదిగా భక్తులు వేకువజాము నుంచే స్వామి వారిని దర్శించుకున్నారు. అంజన్న దర్శనం భక్తులు అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. ఆలయంలో అభిషేకాలు, వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఈవో చంద్రశేఖర్, అధికారులు పర్యవేక్షించారు.

● అంజన్నను దర్శించుకున్న పోలీస్ అధికారులు

కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం కరీంనగర్ ఇంటిలిజెన్స్ ఎస్పీ రాజమహేంద్ర నాయక్, జగిత్యాల అడిషనల్ ఎస్పీ వినోద్ వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈవో చంద్రశేఖర్‌తో పాటు పోలీస్ అవుట్‌పోస్ట్ ఏఎస్సై చిలుక శ్రీనివాస్ ఉన్నారు

● నేడు బండి సంజయ్ రాక

కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పదవీ బాధ్యతలు చేపట్టాక బుధవారం మొదటి సారి కొండగట్టుకు వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తన గెలుపు కోసం అంజన్న సన్నిధిలో ముడుపు కట్టగా స్వామి వారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకుంటారని బీజేపీ నాయకులు తెలిపారు.

లారీ లోంచి జారిపడ్డ రాయి.. తప్పిన ప్రమాదం

శంకరపట్నం, జూన్ 18: శంకరపట్నం మండలం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద కరీంనగర్-వరంగల్ రహదారిపై ఓ గ్రానైట్ లారీ నుంచి బండరాయి జారి కింద పడింది. కొత్తగట్టు గ్రానైట్ క్వారీ నుంచి లారీలో గ్రానైట్ బండరాయిని కరీంనగర్ వైపుకు తీసుకెళ్తన్నారు. మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్దకు రాగానే లారీ టైర్లు రోడ్డు కిందకు దిగాయి. నేల కుంగడంతో టైర్లు కొంత భాగం భూమిలోకి వెళ్లాయి. లారీ అటువైపు వంగడంతో బండరాయి జారి కింద పడింది. ఈ బండరాయి రోడ్డు పక్కన ఉన్న షాపు సమీపంలో పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. లారీలో బండరాయి తరలించడానికి జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడంతోనే జారి కింద పడిందన్నారు. గ్రానైట్ వాహనదారులు కనీస జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొంటున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



కొత్తగట్టులో లారీలోంచి కింద పడ్డ గ్రానైట్ రాయి

సివిల్స్ కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జూన్18: ఉమ్మడి జిల్లాలోని డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ ,ఎస్టీ,ఈబీసీ అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 19 నుంచి జూలై3 వరకు వెబ్‌సైట్"www.tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తరగతులు జూలై18, 2024 నుంచి 2025, జూలై18 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను జూలై 7న నిర్వహించే ఆన్‌లైన్ స్ర్కీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. మరో 50 మంది అభ్యర్థులను ఇంతకుముందు యూపీఎస్సీ ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్)లో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకుంటారని పేర్కొన్నారు. వారు సంబంధిత పత్రాలతో జూలై3లోగా బీసీ స్టడీ సర్కిల్ లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్‌లో దరఖాస్తును సమర్పించాలని సూచించారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, భోజన, రవాణా కోసం నెలకు రూ.5వేలు ఇస్తారన్నారు. గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాద్‌లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

పీఎం కిసాన్ సమ్మాన్ నిధితో రైతులకు మేలు

● కేంద్ర జలశక్తి, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి సోమన్న

జమ్మికుంట, జూన్ 18: ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు పెట్టుబడుల కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రైతులకు ఎంతగానో మేలు చేస్తుందని కేంద్ర జలశక్తి, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి వారణాసిలో పీఎం కిసాన్ నిధి పథకం కింద 17వ విడుత నిధుల విడుదల ప్రారంభ కార్యక్రమాన్ని ప్రత్యేక్షంగా వీక్షించే విధంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యతిథులుగా కేంద్ర మంత్రి, వ్యవసాయ సాంకేతిక అనుప్రయోగ పరిశోధన సంస్థ జోన్ అధికారి డాక్టర్ షేక్ ఎన్ మీరా, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్న మాటాడుతూ పంట పెట్టుబడి సాయం కింద దేశంలోని రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ పథకాన్ని 2019 ఫిబ్రవరిలో ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పూర్‌లో ప్రధాన మంత్రి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు విడుతల్లో రెండు వేల చొప్పున రూ.6వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. 17వ విడుతలతో భాగంగా తొమ్మిది కోట్ల 26లక్షల మంది రైతుల ఖాతాల్లో ఇరువై వేల కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ పద్ధతుల్లో తోటి రైతులకు సహకరించడానికి పారా-ఎక్స్‌టెన్షన్ వర్కర్లుగా పని చేయడానికి కృషి సఖిలుగా శిక్షణ పొందిన 30వేల మందికి పైగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రధాన మంత్రి మోదీ సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ సాంకేతిక అనుప్రయోగ పరిశోధన సంస్థ జోన్ అధికారి డాక్టర్ షేక్ ఎన్ మీరా మాట్లాడుతూ ప్రపంచం, దేశంలో అత్యధికంగా 80శాతం చిన్న, సన్నకారు రైతులు ఉన్నారని, వారికి ఆర్థికంగా చేయూతను అందించేందుకు ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. వ్యవసాయంలో అగ్రి డ్రోన్ల మీద 85శాతం సబ్సిడీ ఇస్తున్నారని, అందులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ శిక్షణ ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధులను రైతులు పెట్టుబడిగా ఉపయోగించుకోవాలన్నారు. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ద్వారా తగిన శాస్త్రీయత సాంకేతిక సలహాలు పొందుతూ వ్యవసాయ రంగంలో రాణించాలని కోరారు. కెవికె ప్రధాన కార్యదర్శి పరిపాటి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులను రక్షించేందుకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించేందుకు రైతు బీమాను కల్పించాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రస్తుతం వ్యవసాయంలో రైతులు నేల ఆరోగ్యంపై అధికంగా దృష్టి పెట్టాలని, నేల ఆరోగ్యమే మానవ మనుగడకు అవసరమని తెలిపారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద తెలంగాణ రాష్ట్రంలోని 29లక్షల 50వేల మంది రైతులకు రూ.590కోట్ల లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకోవడానికి, ఆదాయం పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, హుజూరాబాద్ ఆర్డీవో, మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, కెవికె సిబ్బంది, ఆదర్శ రైతులు, వ్యవసాయ, అనుబంధ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

● కౌశిక్‌రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్న బీజేపీ నాయకులు

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమాకి హాజరైన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతుండగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతుబంధు, రైతు బీమా, 24గంటల కరెంట్, కాళేశ్వరం ప్రాజెక్ట్, తదితర అంశాల ప్రస్తావన తీసుకువచ్చారు. జరుగుతున్న కార్యక్రమం గురించి మాట్లాడకుండా ఇతర అంశాల మీద మాట్లాడటంపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. కౌశిక్‌రెడ్డి సైతం వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. స్వయంగా కేంద్ర మంత్రి స్పందించి బీజేపీ నాయకులకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా, వారు శాంతించడంతో గొడవ సద్దుమనిగింది.

ధర్మపురిలో ఘనంగా మహాలక్ష్మీ నృసింహ మహాయజ్ఞం

ధర్మపురి, జూన్ 18: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టోత్తరశత మహాలక్ష్మీ నృసింహ మహాయజ్ఞం మంగళవారం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరంలాగే లోక కల్యాణార్థం, సమస్త విశ్వశాంతి కోసం హైదరాబాద్‌కు చెందిన శ్రీమాన్ భాగవతుల వంశీకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ఆలయ ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. నరసింహ స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ ఉగ్ర నారసింహ స్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అనేక మంది భక్తులు యజ్ఞంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, సీనియర్ అసిస్టెంట్ అలు వాల శ్రీనివాస్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్ సిబ్బంది ఉన్నారు.



మహాయజ్ఞం నిర్వహిస్తున్న అర్చకులు

మాల్దీవ్స్‌లో నారాయణపూర్ వాసి మృతి

ఎల్లారెడ్డిపేట, జూన్ 18: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన శీతల చంద్రయ్య మాల్దీవ్స్‌లో ప్రమాదవశాత్తు ఈ నెల 17న మృతి చెందాడని కుటుంబ సభ్యులు, స్థానికులు మంగళవారం పేర్కొన్నారు. ఆయన మరణ వార్త తెలియడంతో కుటుంబంతో పాటు స్వగ్రామంలో విషాదం నెలకొంది. నెల రోజుల కిందట చంద్రయ్య సోదరుడు నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మాల్దీవ్స్ నుంచి అంత్యక్రియలకు ఆయన స్వస్థలానికి చేరుకున్నాడు. 15 రోజుల పాటు ఇక్కడే ఉన్న చంద్రయ్య తిరిగి పయనమయ్యాడు. నెల రోజుల వ్యవధిలోనే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా రోధిస్తున్నారు. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం మేరకు.. గ్రామంలోని చంద్రయ్య ఉన్న ఊరిలో ఉపాధి లేక గత 20 ఏళ్లుగా ముంబాయికి వలస వెళ్లాడు. అక్కడ అఫ్గాన్ కంపెనీలో పనులు చేస్తు జీవిస్తుండేవాడు. ఈ క్రమంలో అదే కంపెనీ మాల్దీవ్స్ దేశంలో వంతెన నిర్మాణ పనులను చేపడుతోంది. దాంతో రెండేళ్ల కిందట చంద్రయ్య మాల్దీవ్స్‌కు వెళ్లాడు. నెల రోజుల కిందట అతని సోదరుడు నర్సయ్య అనారోగ్యంతో చనిపోయాడు. స్వగ్రామానికి వచ్చిన చంద్రయ్య అంత్యక్రియలు నిర్వహించి 15 రోజుల పాటు ఉండి తిరిగి పయనమయ్యాడు. ఈ నెల 17న వంతెన పనులు చేస్తున్న క్రమంలో రెండు క్రేన్ల మధ్య చిక్కుకుని చనిపోయాడని కంపెనీ ప్రతినిధులు మృతుడి భార్య పోశవ్వకు సెల్‌ఫోన్ ద్వారా మంగళవారం సమాచారం అందించారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధిస్తున్నారు. భారత ప్రభుత్వం స్పందించి మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించేలా చర్యలు తీసుకోవడంతో పాటు తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.



చంద్రయ్య(ఫైల్)

మృతుడికి భార్య పోశవ్వ, వివాహమైన కూతురు భాగ్యలక్ష్మీ ఉన్నారు. కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య కోరారు.

నేరెళ్లలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

ధర్మపురి, జూన్ 18: ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తి మీద బోనాలు పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. అనంతరం మహిళలు, రైతులు ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. మహిళలు అమ్మ వారలకు పసుపు, కుంకుమ చల్లి, బోనాలు పెట్టి నైవేద్యం సమర్పించారు. కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నేరెళ్ల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు, న్యాయవాది జాజాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ జాజాల శంకర్, ఉపాధ్యక్షులు పాదం చంద్రయ్య, జంగిలి తిరుపతి, కరవత్తుల నాగరాజు,జాజాల రవి ఉన్నారు.



గ్రామంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాలు

మొలకెత్తని జీలుగ, నారు

● వానలేక ఆకాశం వంక చూస్తున్న అన్నదాత



సక్రమంగా మొలకెత్తని జీలుగ విత్తనాలు

కథలాపూర్, జూన్ 18 : ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయని వాతావరణ శాఖ ప్రకటనల నేపథ్యంలో రైతాంగం జీలుగ, పచ్చిరొట్ల వంటి విత్తనాలు పొలాల్లో చల్లుకున్నారు. ఈ నెల మొదటి వారానికి ముందే మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగుకు ఉపక్రమించారు. అయితే ఊహించిన దానికి పరిస్థితి భిన్నంగా ఉండడంతో రైతాంగం ఆందోళన వెలిబుచ్చుతోంది. జూన్ మూడో వారం దాటుతున్నా విపరీతమైన ఎండలు ఉన్న క్రమంలో రైతులు చల్లుకున్న విత్తనాలు ఎండిపోతున్నాయి. కొందరు రైతులు పొలాలు ముందుగా వేసుకుందామని ఆశించి నారు పోసుకోగా ప్రస్తుతం ఎండల తీవ్రతకు ఎదగడం లేదని వాపోతున్నారు. వాతావరణం అనుకూలంగా లేని కారణంగా జీలుగ, పచ్చిరొట్ట సరైన విధంగా మొలకెత్తడం లేదని పేర్కొంటున్నారు 40 కిలోల సంచికి రు. 1200లు వెచ్చించి కొనుగోలు చేసిన విత్తనాలు ఎండల వల్ల మొలకెత్తడం లేదు. కనీసం నీళ్లు పెట్టి బతికించుకునే ప్రయత్నం చేద్దామన్నా బావులు, బోర్లలో నీరు ఆశించిన మేర లేకపోవడం రైతులకు నష్టాలను మిగుల్చుతోంది. వరుణుడు ఎప్పుడు కరుణిస్తాడోనని రైతులు ఆకాశం వంక ఆశగా చూస్తున్నారు కాగా మొక్కజొన్న, పసుపు, వరి, కంది పంటల సాగుకు అదను దాటిపోతోందని అన్నదాత ఆవేదన చెందుతున్నాడు.

ధర్మపురి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ధర్మపురి, జూన్ 18: ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పలు అంశాలు గురించి సభ్యులతో కలిసి చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. ఈ సమావేశంలో ట్యాంకర్ డ్రైవర్స్ ఎంగేజ్, స్వచ్ ఆటోస్ డ్రైవర్స్ పార్కింగ్ గేట్ వద్ద లేబర్, వైకుంఠధామం వద్ద లేబర్ ఎంగేజ్, ట్రాక్టర్ ఎంగేజ్, సానిటేషన్ సిబ్బందికి రేన్‌కోట్స్ కొనుగోలు గురించి చర్చించి తీర్మానించారు. వివిధ వార్డులో స్లాబ్ బిల్లల ఏర్పాటు, మోటార్ కొనుగోలు, బోర్‌వెల్ సామగ్రి కొనుగోలు, వాహనాల రిపేర్, పారిశుధ్య కార్మికులకు బట్టలు కొనుగోలు, ఇతర బిల్లుల చెల్లింపు గురించి చర్చించి తీర్మానించారు. మొత్తం 24 అంశాలకుగాను 24 అంశాలు గురించి చర్చించి తీర్మానించి ఆమోదించారు. ఈ సమావేశంలో ధర్మపురి మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, ఇన్‌చార్జి కమిషనర్ బి. గంగాధర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ గంగాధర్, జేఏవో గణేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్లుల్ల పెద్దచెరువును కాపాడాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గంగపుత్రులు



మెట్‌పల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గంగపుత్ర సంఘం సభ్యులు

మెట్‌పల్లి రూరల్, జూన్, 18 : మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని పెద్ద చెరువును అక్రమంగా ఆక్రమించుకున్న వారి నుంచి కాపాడాలని గంగపుత్ర సంఘం సభ్యులు అధికారులను కోరారు. మంగళవారం మెట్‌పల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల అలసత్వంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వెల్లుల్లలోని పెద్దచెరువు, కుంటలను యథేచ్ఛగా అక్రమార్కులు ఆక్రమించుకుంటున్నరని ఆరోపించారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. చెరువులు, కుంటలపై ప్రభుత్వానికి లీజు రకము చెల్లిస్తూ జీవనోపాధి పొందుతున్న మత్స్యకారలు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చెరువులు, కుంటల శిఖం భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు లక్కంపల్లి రమేష్, తేల రాజయ్య, చిన్నరాజయ్య, నర్సయ్య, నరేందర్, రమేష్, ముంజయ్య, రాజేశ్వర్, శేఖర్, శ్రీనివాస్, సాగర్, పోచయ్య, పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోకు ఘన సన్మానం

జగిత్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల వైద్య విభాగంలో మంగళవారం ఇంచార్జీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సమియోద్దిన్‌ను పలువురు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఇన్‌చార్జి బాధ్యతలను స్వీకరించిన డీఎంఅండ్‌హెచ్‌ఓ సమియోద్దిన్‌ను పలువురు వైద్య శాఖ అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారుల సంఘం, సూపర్‌వైజర్ల సంఘం, ఫార్మసిస్టుల సంఘం నాయకులు, పాల్గొన్నారు.

డీపీఎల్ విజేత 'మార్నింగ్ వాకర్స్'



ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

ధర్మపురి, జూన్ 18: పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డీపీఎల్ క్రికెట్ టోర్నమెట్‌లో మార్నింగ్ వాకర్స్ టీం ఘన విజయం సాధించింది.

ప్రథమ స్థాయిలో విజేతగా నిలిచిన కెప్టెన్ అప్పం తిరుపతి, టీం సభ్యలను పలువురు అభినందించారు. రన్నరప్‌గా నిలిచిన మహేనష్ టీం జట్టుకు టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగన బట్ల దినేష్, కౌన్సిలర్ వేముల నాగలక్ష్మి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, చీపిరిరి శెట్టి రాజేష్, బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి రూ. 18వేలు, ద్వితీయ బహుమతి రూ. 12వేలు అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ టోర్నమెంట్ స్పాన్సర్‌గా పీఏసీఎస్ చైర్మన్ సొల్ల నరేష్, పెద్ది శివకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వేతనాల కోసం కార్యదర్శికి వినతి పత్రం

గంభీరావుపేట, జూన్ 18 : గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి అశోక్‌కు పారి శుధ్య కార్మికులు వేతనాల కోసం మంగళవారం వినతి పత్రం అందజేశారు. గత 6 మాసాలుగా తమకు వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నామని పారిశుధ్య సిబ్బంది వినతి పత్రంలో పేర్కొన్నారు. అప్పట్లో వారం రోజుల్లో వేతనాలు అందేలా చూస్తామని అధికారులు మాట ఇచ్చారని, అయినా ఇప్పటికి వేతనాలు రాలేదన్నారు.

వేతనాలు అందాకే విధుల్లోకి వస్తామని కార్యదర్శికి ఇచ్చిన వినతి పత్రంలో పారిశుధ్య కార్మికులు పేర్కొన్నారు.

దశాబ్దాలు గడిచినా దశ మారని పీహెచ్‌సీ

ప్రజలకు సేవలందించడంలో ప్రథమం

మరుగుదొడ్లు లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

అభివృద్ధి పనుల నిర్మాణంలో జాప్యం



కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కొడిమ్యాల, జూన్ 18: మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారాయి. పాలకులు మారారు. దశాబ్దాలు గడుస్తున్న కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దశ మాత్రం మారలేదు. పాలకులు పట్టించుకోక పోవటంతో సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మెరుగుపడటం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలో 1992లో అప్పటి ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిపోయే వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్, మరుగు దొడ్ల సౌకర్యం లేకపోవటంతో వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జనరల్ వార్డు షెడ్ అసంపూర్తిగా ఉంది. ఆసుపత్రిలో పబ్లిక్ టాయిలెట్లు లేకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఒక మరుగుదొడ్డిని వినియోగించుకుంటూ వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు పడుతూ సేవలందించుటలో ముందున్నారు. ప్రజలకు సేవలు అందించడంలో, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేయించడంలో కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్ర, జిల్లా స్థాయిలో సేవలు అందించడంలో ముందున్నదన్న గుర్తింపు పొందింది. కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం సుమారు 80 నుంచి 100 మంది వివిధ వైద్య పరీక్షలకోసం వస్తుంటారు. ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒకరు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఒక వైద్యురాలు, ఇతర సిబ్బంది సేవలు అందిస్తున్నారు. మూడు సంవత్సరాలుగా మేల్ సూపర్‌వైజర్ పోస్టులు రెండు, మొదటి ఏఎన్ఎంలు 9కిగాను 6, హెల్త్ అసిస్టెంట్లు 9కిగాను 3 ఖాళీగా ఉన్నాయి. అంతే కాకుండ స్టాఫ్ నర్సులు 3కుగాను రెండు ఖాళీగా ఉన్నాయి.



పనులు ప్రారంభించిన ఎంపీపీ అధికారులు (ఫైల్)

కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతు పనులకు వైద్య ఆరోగ్యశాఖ నిధుల నుంచి 7లక్షల 50 వేల రూపా యలను మంజూరు చేసింది.

సుమారు ఏడాది క్రితం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతు పనులకు, సీసీ రోడ్డు నిర్మాణం, జనరల్ వార్డు పూర్తి చేసేందుకు, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం పనులకు ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ ప్రశాంతి, మాజీ సర్పంచు మమతనర్సింహారెడ్డి, వైద్యులు, మండల ప్రజాప్రతినిధులు భూమి పూజ చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోక పనులు భూమి పూజకే పరిమితం అయ్యాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మరమ్మతు పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు పలు మార్లు నోటీసులను అందించినట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారి ద్వారా తెలిసింది. అభివృద్ధి పనులను చేయిస్తూ, మండలంలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీకి చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చొరవ చూపాలని మండల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

అభివృద్ధి పనుల నిర్మాణం చేయాలి

పరమేశ్వరి, వైద్యురాలు



కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భూమి పూజ చేసిన అభివృద్ధి పనుల నిర్మాణం కాంట్రాక్టర్ త్వరగా చేపట్టాలి. పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలి. ఆసుపత్రికి వచ్చి పోయే వారికి అవసరం ఉన్న సౌకర్యాలను కలిపించాలి.

వృద్ధులకు వరం..రివర్స్ మార్టిగేజ్

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నేతలకు వివరాలను అందిస్తున్న వృద్ధులు

జగిత్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్లకు పోషణ, ఆర్థికా వసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ వరం లాంటిందని సీనియర్ సిటిజన్స్ అసోసియే షన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం ప్రపంచ వయోధికుల వేదింపుల నివారణకు పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వ యోవృద్ధుల పోష ణ, రక్షణ సంక్షేమ చట్టం 2007 నియమావళి ప్రకారం తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబందిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి పిర్యాదు చేస్తూ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని, బ్యాంకులో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారు. వయోధికులయిన తల్లిదండ్రుల మరణాం తరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజన్ తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని తెలిపారు. ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగ ణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లిం చాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశం లో అసోసియేషన్ నాయకులు విజయ్, హన్మంత్‌రెడ్డి, యాకూబ్, ప్రకాశ్, సత్యనారాయణ, శివానందం, రాజ్ మోహన్, కమలాకర్, గంగాధర్ పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం సిగ్గుచేటు



ధ్వంసమైన శిలాఫలకం

కోరుట్ల రూరల్, జూన్ 18 : తాము గతంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం సిగ్గు చేటని నాగులపేట బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎఖీన్‌పూర్ సింగిల్‌విండో చైర్మన్ నర్సారెడ్డి ఆరోపించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు దొంగచాటుగా శిలాఫలకం పగులగొట్టి తమ పైశాచిక ఆనం దానికి తెగబడ్డారన్నారు. గ్రామానికి మేము చేసిన అభివృద్ధిని మించి పనులు చేపట్టాలని ఇలాంటి ఘటనలకు పాల్పడడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోమారు ఇదే మాదిరి సంఘటనలు పునరావృతమైతే క్షమించేదిలేదన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి అస్వస్థత

వేములవాడ టౌన్, జూన్ 18: బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అస్వస్థత గురవడంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం హైదరాబాద్ ఆసుప త్రికి తరలించారు. గుండెకు సంబంధించి బాధ పడుతున్నట్లు గుర్తించి వైద్యులు మెరుగైన సేవల నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి, బండి సంజయ్, మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంతోష్ బాబు, రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, హైదరాబాద్‌కు వెళ్లి ప్రతాప రామకృష్ణను పరామర్శించారు.

మాదాపూర్‌లో జువ్వాడి కృష్ణారావు పరామర్శ



రాజారెడ్డిని పరామర్శిస్తున్న కృష్ణారావు

కోరుట్ల రూరల్, జూన్ 18 : మండలంలోని మాదాపూర్‌లో కట్కం రాజారెడ్డి అనే వ్యక్తి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందు తుండగా మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నా యకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలు తెలుసుకుని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్య నారాయణరావు, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మహిపాల్‌రెడ్డి, పడాల లచ్చన్న ఉన్నారు.

రేపాకలో ప్రాచీన శిల్పకళా సంపద



చౌడమ్మగుండుపై శిల్పకళా సంపద

ఇల్లంతకుంట, జూన్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలోని చౌడమ్మగుండుపై ప్రాచీన శిల్పకళా సంపద వెలుగులోకి వచ్చింది. కొత్త తెలంగాణ చరిత్రబృందం సభ్యులు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలం రేపాకలోని చౌడమ్మగుండుపై 10వ శతాబ్దానికి చెందిన అర్ధశిల్పాల దృశ్యకావ్యం చెక్కిఉంది. శిల్పంలో అశ్వారూఢుడైన ఒక వీరుడు అడివిపందిని బల్లెంతో పొడుస్తున్నట్లు కనిపిస్తుంది. అతడి వెనకాల రాజచత్రంతో మావటీడు ఏనుగుతో కనిపిస్తున్నాడు. దీనిని బట్టి పూర్వపు రాజులు మృగయావినోదం జరిపినట్లు గోచరిస్తుందని పేర్కొన్నారు. గతంలో నర్మెటలో లభించిన వీరగల్లులా ఇక్కడ కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ లభించిన శిల్పకళా సంపద వివరాలను కొత్తతెలంగాణ చరిత్రబృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ దృష్టికి తీసుకెళ్లినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్రబృందం సభ్యులు కెవిజికే ఆచార్య, వేములవాడ హరీష్, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వ్రతం



పెద్దమ్మ ఆలయం చుట్టు ప్రదక్షినలు చేస్తున్న భక్తులు



పెద్దమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

మెట్‌పల్లి, జూన్, 18: పట్టణంలోని బంగారు పెద్దమ్మ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వ్రతాన్ని నిర్వహకులు ఘనంగా జరిపించారు. మంగళవారం ఆలయంలో బంగారు తల్లి అమ్మవారికి, శ్రీవల్లి దేవి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు, లక్ష్మీదేవి పూజలు తదితర కార్యక్రమాలను ఆలయ పురోహితుడు మదన్‌శర్మ జరిపారు. అనంతరం ఉత్సవ మూర్తులతో భక్తులు పెద్దమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆలయంలో ఏర్పాటు చేయగా అమ్మవారికి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పుష్పార్చనలతో అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు ఆలయం సమీపంలోని శ్రీ ఐశ్వర్యలక్ష్మి గోశాలలోని గోమాతలకు మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పురోహితుడు అమ్మవారి పసుపు కొమ్ము, గాజులు, పండ్లను భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనలు అందజేశారు.

ఎమ్మెల్సీని కలిసిన డీఎంహెచ్‌వో

జగిత్యాల అర్బన్, జూన్ 18: ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని మంగళవారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సమీయొద్దీన్ కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సమీయొద్దీన్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు నల్లగొండకు కేంద్ర మంత్రి రాక

కొడిమ్యాల, జూన్ 18: ఈ నెల 19న బుధవారం మండలంలోని నల్లగొండ గ్రామంలోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ మంత్రిగా మొదటిసారి వస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని నమిలికొండ గ్రామ బస్ స్టేజీ వద్ద స్వాగతం పలకటానికి బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వెల్లుతారన్నారు. అనంతరం నల్లగొండ ఆలయంలో నర్సింహస్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకుంటారని తెలిపారు.

20న ఉద్యోగ మేళా

జగిత్యాల అర్బన్, జూన్ 18: పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఈనెల 20వ తేదీన ఐసీఐసీఐ బ్యాంకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన పాతిక సంవత్సరాల్లోపు వయస్సు గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 7400096529 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

బస్సు ట్రిప్పుల పెంపునకు ఎమ్మెల్యే హామీ

కథలాపూర్, జూన్ 18 : కోరుట్ల డిపో నుంచి కథలాపూర్ మీదుగా హైదరాబాద్ వెళ్లే బస్సుల ట్రిప్పులు పెంచాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తేవడంతో సానుకూలంగా స్పందించారని మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గడీల గంగప్రసాద్ తెలిపారు. మండలం నుంచి హైదరాబాద్‌లో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ఒకే ట్రిప్పు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించినట్లు చెప్పారు. అదేవిధంగా గంభీర్‌పూర్‌కు నిలిపివేసిన ట్రిప్పులను యథావిధిగా నడపాలని కోరగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి బస్సు నడిపేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ఈ నెల 21న మండల సమావేశం

కొడిమ్యాల, జూన్ 18: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21న మండల సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ స్వర్ణలత, ఎంపీడీవో స్వరూప తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



ప్రత్యేకాధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న గ్రామస్థులు

రాయికల్, జూన్ 18: మండలంలోని కట్కాపూర్ గ్రామం నుంచి మండల కేంద్రమైన రాయికల్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్థులు, విద్యార్థులు ప్రత్యేకాధికారికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. కొన్ని సంవత్సరాలుగా తమ గ్రామం నుంచి రాయికల్‌కు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదని, దీంతో మహిళలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భాగ్యలక్ష్మి, లావణ్య, సారిక, లక్ష్మి, భాగ్య, ఫర్హీనా, జల, రజిత, మానస, రమాదేవి, రాధ, మమత పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

కోనరావుపేట, జూన్ 18: అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు, కళాశాలలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూజ్యం కార్తీక్ కోరారు. కోనరావుపేటలో ఏబీవీపీ కార్యకర్తల సమావేశం అనంతరం మంగళవారం మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు కృషి చేయాలని అన్నారు.